## <u>ఎస్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ</u>

పత్రికా ప్రకటన                                        తేది.19.08.2024.

### <u>మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన మారుటి తండ్రికి 07 సం. కఠినకారాగార జైలు శిక్ష మరియు జరిమానా విధించిన న్యాయస్థానం.</u>

అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివసించే ఫిర్యాదికి గతంలో పెళ్లి అయ్యి ఇద్దరు ఆడ పిల్లలు సంతానం ఉన్నట్లు, కొద్దిరోజులకు వారు విడిపోయి మరొక వ్యక్తితో రెండో వివాహం చేసుకుని తన పెద్ద కూతురు (17 సం)తో కలిసి నివాసం ఉంటున్నట్లు. ఈ క్రమంలో గత కొద్ది రోజులుగా ఫిర్యాది ఇంటిలో లేని సమయంలో మారుటి తండ్రి సదరు బాలికతో అసభ్యకరంగా ప్రవర్తిస్తూన్నాడని సదరు బాలిక ఫిర్యాదికి చెప్పగా గట్టిగా మందలించినట్లు, అయినా సరే మారుటి తండ్రి తన ప్రవర్తన మార్చుకోకుండా అదే విధంగా చేస్తుండటంతో ది.21.12.2018 తేదిన అజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా సదరు ఫిర్యాదు పై పోలీసు వారు క్రైమ్ నెంబర్ 575 /2018 u/s 354 (A) IPC, 9(l)(n) r/w 10 of POCSO యాక్ట్ కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.

అప్పటి అజిత్ సింగ్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసు సదరు కేసును దర్యాప్తు చేసి నిందితుడైన మారుటి తండ్రిని ది.23.12.2018 తేదిన అరెస్ట్ చేసి సి.ఎం.ఎం కోర్ట్ నందు హాజరు పరచి రిమాండ్ కు తరలించడం జరిగింది. అనంతరం చార్జ్ షీట్ ఫైల్ చేయడం జరిగింది.

విచారణ అనంతరం నిందితుడు విజయవాడ న్యూ ఆర్ ఆర్ పేటకు చెందిన దన్నె ఆనందరాజు (37సం.) పై నేరం ఋజువైనందున ది.19.08.2024వ తేదీన విజయవాడ POCSO Court, ఇన్ చార్జ్ జడ్జి శ్రీ తిరుమల వెంకటేశ్వర్లు గారు నిందితుడు కి ఏడూ సంవత్సరముల కఠినకారాగార జైలు శిక్ష మరియు రూ.10,000/- జరిమానా విధిస్తూ తీర్పు ఇవ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ శ్రీ గుజ్జుల నాగి రెడ్డి గారు సి.యమ్.ఎస్. ఇనస్పెక్టర్ శ్రీ సత్య శ్రీనివాస్, అప్పటి అజిత్ సింగ్ నగర్ సబ్ ఇన్స్పెక్టర్ కె.శ్రీనివాసు మరియు సిబ్బంది పర్యవేక్షణలో 08 మంది సాక్షులను విచారించడం జరిగింది.